విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 307 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|




## భూభారతి రైతులకు రక్షణ కవచం

- నేటి నుంచి 28 మండలాల్లో రెండో విడత
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం- 2025 రైతులకు రక్షణ కవచమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడుతలో నేటి నుంచి రాష్ట్రంలోని 28 మండలాల్లో భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. గత నెల 17నుంచి 30వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో మొదటి

-మిగతా 2 లో



## శ్రీవారికి మరో భారీ విరాళం..

**1.50 కోట్ల చెక్‌ను అందచేసిన బెంగుళూరు వ్యాపారి**

**హైదరాబాద్,**

తిరుమలలో శ్రీవారికి ఆదివారం భారీ విరాళం అందింది. బెంగుళూరుకు చెందిన ఓ వ్యాపార సంస్థ టీటీడీకి రూ.1.50 కోట్లు విరాళంగా ప్రకటించింది. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు బెంగుళూరుకు చెందిన సుయూగ్ వెంచర్స్ ఎల్ఎల్‌పీ సంస్థ ఈ విరాళం అందించింది. ఈ మేరకు ఆ సంస్థ చైర్మన్ యతీశ్ సూరినేని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును ఆదివారం కలిసి విరాళం చెక్కును అందచేశారు.

# మావోయిస్టులతో మాటల్లేవ్

## తుపాకీ వీడాలి



- బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటే
- కేంద్రం కుల గణన నిర్ణయం చారిత్రాత్మకం
- రాష్ట్రంలో బీసీలను తగ్గించి చూపించారు
- కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికలిచ్చినా చర్యలెందుకు తీసుకోలేదు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్**

మావోయిస్టులతో చర్చలకు తావే లేదని, నిషేధిత సంస్థతో సంభాషణ అనే ఆలోచన దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. తుపాకీతో అమాయకులను, గిరిజనులను కాల్చి చంపుతున్నవాళ్లను సామాజిక కోణంతో చూడాలంటారా..

-మిగతా 2 లో



## అణుబాంబులతో దాడి చేస్తాం..

**రష్యాలోని పాక్ రాయబారి బెదిరింపులు**

**న్యూఢిల్లీ,**

పాకిస్థాన్-భారత్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న క్రమంలో రష్యాలోని పాకిస్థాన్ రాయబారి బహిరంగ బెదిరింపులకు దిగారు. ఒక వేళ పాక్‌పై కనుక న్యూఢిల్లీ దాడికి దిగితే అణ్వాయుధాలు సహా పూర్తి స్థాయి శక్తులను వినియోగించి ఇస్లామాబాద్ ప్రతిఘటనకు దిగుతుందని మహమ్మద్ ఖలీద్ జమాలి హెచ్చరించారు.

-మిగతా 2 లో



## ప్రధాని మోడీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ

**భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలపై చర్చ**

**న్యూఢిల్లీ**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ఆదివారం వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎపి సింగ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పహెల్గాం ఉగ్రదాడి కారణంగా భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలపై చర్చించినట్లు సమాచారం. ఎయిర్ చీఫ్ మార్షల్,

-మిగతా 2 లో


## ఈ నెల 8 వరకు వర్షసూచన

- నేడు, రేపు పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక

**హైదరాబాద్**

రాష్ట్రంలో ఈ నెల ఎనిమిదో తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో (గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో) కూడిన వర్షం పడే సూచనలున్నాయనీ,

-మిగతా 2 లో





## 17 నెలల్లో 17 పైసలియ్యలే!


- 'ఫీజు' రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?
- సర్కారు నిర్లక్ష్యం.. విద్యార్థులకు శాపం
- కాలేజీలు మూతపడే ప్రమాదం
- లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం
- ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కండ్లు తెరవాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

**హైదరాబాద్,**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద కనీసం 17 పైసలు కూడా చెల్లించలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బడా కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు చెల్లించిన ప్రభుత్వం.. విద్యార్థుల కోసం ఫీజు బకాయిలు ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు.

-మిగతా 2 లో

# మీరు కోరుకునేదే జరుగుతుంది



## పాక్‌తో ఉద్రిక్తతల వేళ రాజ్‌నాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు..!

- భారత్‌పై దాడికి ప్రయత్నించేవారికి సరైన సమాధానం చెబుతాం
- దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడడం నా బాధ్యత
- 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యం

**న్యూఢిల్లీ**

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రికత్తలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడికి ప్రయత్నించేవారికి సరైన సమాధానం చెబుతామన్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడుకోవడం రక్షణమంత్రిగా తన బాధ్యత అన్నారు. ప్రధాని మోదీ పనితీరు. పట్టుదల గురించి అందరికీ ఈ విషయం తెలుసునని.. ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని.. ఈ విషయంలో తాను హామీ ఇస్తున్నానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో

## బద్రీనాథ్ ఆలయంలో పూజలు ప్రారంభం




**బద్రీనాథ్**

చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్ దేవాలయాన్ని భక్తుల కోసం ఆదివారం ఉదయం 6 గంటలకు తెరిచారు. వేద మంత్రోచ్చారణల

-మిగతా 2 లో

## బీఎస్ఎఫ్‌కు 16 కొత్త బెటాలియన్లు

**17 వేల మంది చేరికకు రంగం సిద్ధం**



**న్యూఢిల్లీ**

భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) మరింత పటిష్ఠం కానుంది. 17 వేల మందితో కూడిన 16 బెటాలియన్‌లను అదనంగా చేర్చడానికి

-మిగతా 2 లో

# భూభారతి రైతులకు రక్షణ కవచం

(మొదటి తరువాయి)

విడత నిర్వహించిన మాదిరిగానే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ చట్టం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పునకు నాంది పలకబోతోందని అన్నారు. భూ భారతి చట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని చెప్పారు. ఇక నుంచి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయాల్లోనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించనున్నట్టు తెలిపారు. ప్రతి కలెక్టర్ రెవెన్యూ సదస్సులకు హాజరై రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలను వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపుతారని పేర్కొన్నారు. భూ భారతి చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు.

**రెండో విడతలో**

ఆదిలాబాద్ జిల్లా భరోజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్, హన్మకొండ జిల్లా నడికుడ, జగిత్యాల జిల్లా బుగ్గారం, జనగాం జిల్లా ఘన్‌పూర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ, జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల్, కరీంనగర్ జిల్లా సైదాపూర్, కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్, మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లె, మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్, మంచిర్యాల జిల్లా భీమారం, మెదక్ జిల్లా చిల్పిచెడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర, నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవల్లి, నల్గొండ జిల్లా నకిరేకల్, నిర్మల్ జిల్లా కుంతాల, నిజామాబాద్ జిల్లా మెండోరా, పెద్దపల్లి జిల్లా ఎలిగేడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి, రంగారెడ్డి జిల్లా కుందుర్గ్, సంగారెడ్డి జిల్లా కొండాపూర్, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట, సూర్యాపేట జిల్లా గరిడేపల్లె, వికారాబాద్ జిల్లా ధరూర్, వనపర్తి జిల్లా గోపాలపేట, వరంగల్ జిల్లా వర్ధన్నపేట్, యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండలాల్లో నేటి నుంచి భూ భారతి అమలు కానుంది.

## మావోయిస్టులతో మాటల్లేవ్

(మొదటి తరువాయి)

ఇది ఎలాంటి నైతికత అని అన్నారు. మావోయిస్టులపై నిషేధం విధించింది కాంగ్రెస్ అని, ఇప్పుడు అదే పార్టీ నేతలు చర్చలు జరపాలని మాట్లాడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. అసలు మావోయిస్టులపై నిషేధాన్ని ఎత్తివేయగల ధైర్యం కాంగ్రెస్ సర్కార్‌కు ఉందా అని ప్రశ్నించారు. గతంలో మావోయిస్టులు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నాయకుల్ని సహా ఎన్నో హత్యలు చేశారని తెలిపారు. గిరిజనుల్ని, పోలీసులను బాంబులతో, తుపాకులతో చంపినవాళ్లతో ప్రభుత్వం చర్చలు జరపాలనుకోవడమే మానవత్వానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. రోహింగ్యాల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అలసత్వంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. పాస్‌పోర్టు, వీసా లేని విదేశీయులను గుర్తించి పంపించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తూతూ మంత్రంగా వ్యవహరిస్తోందని, ఇది దేశ భద్రతకు ముప్పుగా మారవచ్చున్నారు. కాళేశ్వరం నీటి ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిందని, అయినా చర్యలు తీసుకోని ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందన్నారు. బీఆర్ఎస్ అవినీతికి కాంగ్రెస్ అండగా మారిందని, రెండు పార్టీలు కలసి మావోయిస్టులతో చర్చలు అంటూ ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నంలో ఉన్నాయన్నారు. మోడీ ప్రభుత్వం చేపట్టిన కులగణన చారిత్రాత్మకమని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన సర్వేలో బీసీ జనాభాను తక్కువగా చూపించారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వ్యవహారాల్లో విఫలమైందని, ఆరు గ్యారంటీల అమలుపై డమ్మీ డ్రామాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని, వారు తుపాకీ వదిలి పోలీసులకు లొంగిపోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వాసాల రమేష్, మాజీ మేయర్ సునీల్ రావు, కొత్తపల్లి మాజీ మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# 17 నెలల్లో 17 పైసలియ్యలే!

(మొదటి తరువాయి)

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి.. విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఆదివారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ఈ పథకాన్ని కేసీఆర్ అమలు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తూట్లు పొడుస్తున్నదని నిప్పులు చెరిగారు. డిగ్రీ కాలేజీలకు రూ.800 కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు.'విద్యార్థులే పరీక్షలు పెట్టాలని వేడుకునే దుస్థితి నెలకొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం కాదా ఏప్రిల్‌లో జరగాల్సిన పరీక్షలను శాతవాహన, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ సహా కొన్ని యూనివర్సిటీల పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడం సర్కారు చేతగానితనానికి నిదర్శనం కాదా?' అని ప్రశ్నించారు. సకాలంలో పరీక్షలు పెట్టకపోవడంతో డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు లా, పీజీ సెట్లు, ఇతర పోటీ పరీక్షలు రాసే అవకాశం



కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.

**మొద్దునిద్ర నటిస్తున్న సర్కారు**

ప్రైవేట్ డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు పరీక్షలను పక్కనబెట్టి నిరసనలకు దిగుతుంటే ప్రభుత్వం మాత్రం మొద్దునిద్ర నటిస్తున్నదని ధ్వజమెత్తారు. కాలేజీల యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి సిబ్బందికి జీతాలివ్వలేని దారుణ పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. అద్దెలు, అప్పులభారం భరించలేక కొన్ని కాలేజీలు అడ్మిషన్లనే నిలిపివేశాయని, మరికొన్ని తాళాలు వేసి సెలవులు ప్రకటించాయని తెలిపారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి, మంత్రులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల చొప్పున విద్యాభరోసా కార్డులు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీకి అతీగతీలేకుండా పోయిందని హరీశ్‌రావు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరిచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మీరు కోరుకునేదే జరుగుతుంది..

(మొదటి తరువాయి)

సంస్కృతి జాగరణ్ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని సంచలన వ్యాఖ్యలు చేశారు. సైనికులు దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతున్నారని.. మరో వైపు రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. ఓ వైపు సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే.. సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారన్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడడం తన బాధ్యత అని, దేశంపై దాడికి ప్రయత్నించేవారికి సరైన రీతిలో సమాధానం ఇవ్వడం తన విధి అన్నారు. మన ప్రధాని గురించి మీ అందరికీ తెలుసు. ఆయన పని విధానం, పట్టుదల ఏంటే తెలుసునని.. ఆయన సారథ్యంలో మీరంతా కోరుకునేది కచ్చితంగా జరుగుతుందని హామీ ఇస్తున్నానన్నారు. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాకుండా.. సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉందని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో ఉన్నారన్నారు. ఇది చిన్న లక్ష్యం కాదనన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రతిష్ట పెరిగిందనే వాస్తవాన్ని అందరూ అంగీకరిస్తారని.. ఈ కాబట్టి ఈ లక్ష్యం సాధ్యమవుతుందన్నారు. ఇదిలా ఉండగా.. రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ఢిల్లీలో జపాన్ రక్షణ మంత్రి ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. అంతర్జాతీయ భద్రతా పరిస్థితులపై చర్చించడం, ద్వైపాక్షిక రక్షణ సహకారంపై ఇద్దరు నేతలు చర్చించనున్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొన్న సమయంలోనే ఈ భేటీ జరుగనున్నది. భారత్-జపాన్ మధ్య ఇప్పటికే మంచి స్నేహం ఉన్నది. ఇద్దరు నేతలు చివరిసారిగా గతేడాది నవంబర్‌లో లావో పీడీఆర్‌లో జరిగిన ఏషియన్ రక్షణమంత్రుల సమావేశంలో కలిశారు. ఆ సమయంలో ద్వైపాక్షిక రక్షణ, సాంకేతిక సహకారంపై చర్చించారు.

## హైటెక్ తరహాలో ములుగు 'బస్టాండ్'

### మంత్రి పొన్నం ప్రభాకర్

**ములుగు**

ములుగు జిల్లాలో హైటెక్ తరహాలో నిర్మించనున్న నూతన బస్టాండ్‌ను ఆరు నెలల్లోపు పూర్తి చేసి ప్రారంభించి జిల్లా ప్రజల దశాబ్దాల కలను నెరవేరుస్తామని రోడ్డు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆదివారం ములుగు జిల్లాకు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రులు భారీ ర్యాలీగా జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్‌తో కలిసి రూ.4.80కోట్లతో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. తామిచ్చిన హామీలనే కాకుండా నూతన పథకాలనూ అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలో 1989లో నిర్మించిన బస్టాండ్ పరిస్థితి బాగాలేదని మంత్రి సీతక్క తెలుపగానే నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించామని చెప్పారు. మంగపేట మండలంలో రూ.50 లక్షలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తవుతున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మంగపేట మండల కేంద్రంలో రూ.7కోట్లతో చేపట్టనున్న బస్ డిపో పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రేమనగర్ వద్ద గిరిజన యూనివర్సిటీ, సమీకృత కలెక్టరేట్, వైద్య కళాశాల ఉన్న కారణంగా ఎకరం స్థలంలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టనున్నట్టు హామీ ఇచ్చారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా సంఘాలతో 600 బస్సులను కొనుగోలు చేసి బస్సు యజమానులుగా చేశామని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి నేడు రాష్ట్రంలో బీసీల పాలిట దేవుడుగా మారి 42 శాతం రిజర్వేషన్ సాధించడం గొప్ప విషయమని అన్నారు.

## అణుబాంబులతో దాడి చేస్తాం..

(మొదటి తరువాయి)

రష్యాకు చెందిన ఆర్‌టీ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 'భారత దేశ ఉన్మాద మీడియా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు మమ్మల్ని ఆ దిశగా బలవంతం చేశాయి. పాక్‌లోని కొన్ని ప్రాంతాలు లక్ష్యంగా దాడులు చేయాలని భారత్ నిర్ణయించినట్టు కొన్ని లీకైన డాక్యుమెంట్ల ద్వారా వెల్లడైంది. కాబట్టి ఇది జరగబోతున్నదని, ఇది ఆసన్నమైందని మేము భావిస్తున్నాం' అని ఆయన అన్నారు. అదే పరిస్థితి ఏర్పడితే తాము సంఖ్యాబలం గురించి ఆలోచించమని, తమ సంప్రదాయ, అణు శక్తి రెండింటినీ పూర్తి స్థాయిలో వినియోగిస్తామని ఆయన తెలిపారు. ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉన్న పాకిస్థాన్ ఆర్మీ అన్నింటికీ సన్నద్ధమై ఉందని ఆయన చెప్పారు.

## ప్రధాని మోడీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ

(మొదటి తరువాయి)

ప్రధాని మధ్య సమావేశం జరిగినట్లు సంబంధిత అధికారులు ధ్రువీకరించారు. అయితే మరింత సమాచారం ఇవ్వడానికి అధికారులు నిరాకరించారు. కాగా, శనివారం భారత నౌకాదళపతి నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి ప్రధానమంత్రితో సమావేశమైన సంగతి తెలిసిందే. నౌకాదళపతితో సమావేశం జరిగిన 24 గంటల వ్యవధిలోనే వైమానిక దళాధిపతితో కూడా ప్రధాని సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక గతవారంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద ద్వివేదితో మోడీ సమావేశమయ్యారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మరణించిన తరువాత ఈ దాడిలో పాల్గన్న వారిని కఠినంగా శిక్షిస్తామని భారత్ హెచ్చరించింది. ఏప్రిల్ 29న అత్యున్నత రక్షణాధికారులతో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో మోడీ మట్లాడుతూ పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందన విధానం, లక్ష్యాలు, కాల వ్యవధి నిర్ణయించుకోవడంలో సాయుధ దళాలకు 'పూర్తి కార్యాచరణ స్వేచ్ఛ'ను ప్రకటించారు. వీటితో పాటు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, అట్టారి వద్ద అంతర్జాతీయ క్రాసింగ్‌ను మూసివేయడం, దౌత్య సంబంధాలను తగ్గించడం వంటి చర్యలనూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## ఈ నెల 8 వరకు వర్షసూచన

(మొదటి తరువాయి)

అదే సమయంలో అక్కడక్కడా వడగండ్లు పడే అవకాశముందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశారు. ఆ జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలున్నాయి. మిగతా జిల్లాల్లోనూ అక్కడక్కడా వర్షం కురిసే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. అక్కడక్కడా ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. వర్షాల నేపథ్యంలో వాతావరణం చల్లబడటంతో గరిష్ట ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఆదివారం రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలో వందకుపైగా ప్రాంతాల్లో వర్షం పడింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో అత్యధికంగా 5 సెంటీమీటర్ల వాన పడింది.

## బద్రీనాథ్ ఆలయంలో పూజలు ప్రారంభం

(మొదటి తరువాయి)

నడుమ దేవాలయం తలుపులను తెరిచారు. భక్తులపైన 10 నిమిషాలపాటు హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించారు. భక్తులు 'జై బదరీ విశాల్' అంటూ నినాదాలు చేశారు. భారత సైన్యం బ్యాండ్ భక్తి సంగీతాన్ని వినిపించింది. మన, బేమ్నీ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు ఝుమైలో నృత్యం చేశారు. ఇతర రాష్ట్రాల భక్తులు భజనలు చేశారు. 15 టన్నుల రకరకాల పూలతో దేవాలయాలను అలంకరించారు.

## బీఎస్ఎఫ్‌కు 16 కొత్త బెటాలియన్లు

(మొదటి తరువాయి)



బీఎస్ఎఫ్ సిద్ధమవుతున్నది. ఇప్పటికే 193 బెటాలియన్లతో ఉన్న బీఎస్ఎఫ్ శక్తి సుమారు 2.70 లక్షలకు చేరనుంది. అలాగే పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను కాపాడటానికి వరుసగా పశ్చిమ, తూర్పు కమాండ్‌ల కోసం రెండు ఫార్వర్డ్ హెడ్ క్వార్టర్‌లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి తుది అనుమతి పొందేందుకు సిద్ధంగా ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ప్రణాళికలకు ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం లభించింది. ప్రస్తుతం మన పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, పాకిస్థాన్ సరిహద్దుల నుంచి నిత్యం సవాళ్లు ఎదురవుతున్న క్రమంలో బీఎస్ఎఫ్ పటిష్ఠతకు ఈ కొత్త బెటాలియన్లు ఎంతో ఉపయోగపడతాయని భావిస్తున్నారు. కేంద్రం ఏర్పాటు చేయనున్న రెండు కమాండ్ బేస్‌లలో ఒకటి జమ్ములో, రెండోది బంగ్లాదేశ్ సరిహద్దు నిఘాకు మిజోరంలో ఏర్పాటు చేస్తారు.


## లోయలో పడిన ఆర్మీ వాహనం.. ముగ్గురు సైనికులు మృతి



శ్రీనగర్ మే 4 - ప్రజా స్వేచ్ఛ

ఆర్మీ వాహనం అదుపుతప్పింది. లోయలోకి అది దూసుకెళ్లింది. 700 అడుగుల ఎత్తు నుంచి కిందపడింది. ఆర్మీ వాహనం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో ముగ్గురు సైనికులు మరణించారు. పలువురు గాయపడ్డారు. వెంటనే అక్కడకు చేరుకున్న రెస్క్యూ దళాలు సహాయక చర్యలు చేపట్టారు. జమ్మూకశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం ఉదయం జమ్మూ నుంచి శ్రీనగర్‌కు ఆర్మీ కాన్వాయ్ వెళ్తున్నది. ఉదయం 11.30 గంటల సమయంలో జాతీయ రహదారి 44లోని బ్యాటరీ చష్మా ప్రాంతం సమీపంలో ఒక ఆర్మీ వాహనం అదుపుతప్పింది. 700 అడుగుల లోతైన లోయలోకి అది దూసుకెళ్లింది. ఆర్మీ వాహనం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో ముగ్గురు సైనికులు మరణించారు. పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన పలు కాగితాలు, వస్తువులు ప్రమాద స్థలం వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్నాయి.కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఆర్మీ, జమ్మూకశ్మీర్ పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళ సభ్యులు అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. మరణించిన సైనికులు, గాయపడిన వారిని పైకి చేర్చారు. మరణించిన జవాన్లను అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మాన్ బహదూర్‌గా గుర్తించారు. గాయపడిన సైనికులను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు జరుపుతున్నట్లు ఆర్మీ అధికారులు తెలిపారు.

## జైన ఉపవాస దీక్షలో మూడేళ్ల బాలిక మృతి



ఇండోర్ మే 4 - ప్రజా స్వేచ్ఛ

జైన మతాచారాల ప్రకారం మరణించే వరకు ఉపవాసం చేసే దీక్షను పాటించిన మూడేళ్ల బాలిక మరణించింది. ఐటీ ప్రొఫెషనల్స్ పీయూష్ జైన్, వర్ష జైన్‌ల కుమార్తె వియన (3)కు బ్రెయి న్ ట్యూమర్ ఉన్నట్లు నిరుడు డిసెంబరులో గుర్తించారు. ఆమెకు ముం బైలో శస్త్ర చికిత్స చేయించారు.ఈ ఏడాది మార్చి నుంచి ఆమె ఆరో గ్యం క్షీణిస్తుండటంతో జైన సాధువు రాజేశ్ ముని మహరాజ్ వద్దకు తీసుకెళ్లారు. వియనకు మరణం ఆసన్నమైందని, పవిత్రమైన సంతారా ప్రతిజ్ఞ తీసుకోవాలని సలహా ఇచ్చా రు. ఆ తర్వాత బాలిక ప్రాణాలు కోల్పోయింది.

## రోడ్డుపై వెళ్తున్న కారు పేలి.. డ్రైవర్ సజీవ దహనం




రాంచీ మే 4 -ప్రజా స్వేచ్ఛ

రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు చెలరేగాయి. కొన్ని క్షణాల్లోనే ఆ కారులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో మంటల్లో కాలి డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. ఇది చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. జార?ండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. కద్మా ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు వ్యాపించాయి. దీంతో డ్రైవర్ కారును రోడ్డుపై ఆపాడు. ఆ కారు డిక్కీలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఆ మంటల్లో కారు కాలిపోయింది. కారు డ్రైవ్ చేసిన వ్యక్తి సజీవ దహనమయ్యాడు. ఈ సంఘటన చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు.కాగా, ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు, ఫోరెన్సిక్ బృందం అక్కడకు చేరుకున్నారు. మృతుడ్ని సునీల్ అగర్వాల్‌గా గుర్తించారు. కారు పేలిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# నేటి నుంచి 28 మండలాల్లో భూభారతి

**భూభారతి రైతులకు రక్షణ కవచం**
**- నేటి నుంచి 28 మండలాల్లో రెండో విడత**
**- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్‌మే 4 - ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం- 2025 రైతులకు రక్షణ కవచమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడుతలో నేటి నుంచి రాష్ట్రంలోని 28 మండలాల్లో భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. గత నెల 17నుంచి 30వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో మొదటి విడత నిర్వహించిన మాదిరిగానే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ చట్టం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పునకు నాంది పలకబోతోందని అన్నారు. భూ భారతి చట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని చెప్పారు. ఇక నుంచి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయాల్లోనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించనున్నట్టు తెలిపారు. ప్రతి కలెక్టర్ రెవెన్యూ సదస్సులకు హాజరై రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలను వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపుతారని పేర్కొన్నారు. భూ భారతి చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు.

**రెండో విడతలో**

ఆదిలాబాద్ జిల్లా భరోజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్, హన్మకొండ జిల్లా నడికుడ, జగిత్యాల జిల్లా బుగ్గారం, జనగాం జిల్లా ఘన్‌పూర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ, జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల్, కరీంనగర్ జిల్లా సైదాపూర్, కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్, మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లె, మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్, మంచిర్యాల జిల్లా భీమారం, మెదక్ జిల్లా చిల్పిచిడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర, నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవల్లి, నల్గొండ జిల్లా నకిరేకల్, నిర్మల్ జిల్లా కుంతాల, నిజామాబాద్ జిల్లా మెండోరా, పెద్దపల్లి జిల్లా ఎలిగేడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి, రంగారెడ్డి జిల్లా కుందుర్గ్, సంగారెడ్డి జిల్లా కొండాపూర్, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట, సూర్యాపేట జిల్లా గరిడేపల్లె, వికారాబాద్ జిల్లా ధరూర్, వనపర్తి జిల్లా గోపాలపేట, వరంగల్ జిల్లా వర్దన్నపేట్, యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండలాల్లో నేటి నుంచి భూ భారతి అమలు కానుంది.

# తోకాడిస్తున్న పాకిస్తాన్.. ఇగ్లా-ఎస్ మిస్సైల్స్‌ని సిద్ధం చేసిన భారత సైన్యం..!

న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ

పహల్గాం తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. రోజురోజుకు పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇప్పటికే సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యం కవ్వింపులకు పాల్పడుతున్నది. ఈ క్రమంలోనే రష్యా నుంచి భారత్ ఇగ్లా-ఎస్ మిస్సైల్‌ని దిగుమతి చేసుకున్నది. అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు భారత్ ఈ స్మాల్‌రేంజ్ మిస్సైల్‌ను దిగుమతి చేసుకుంది. దాంతో భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కానుందని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. సైన్యానికి ప్రభుత్వం ఇచ్చిన ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ పవర్స్‌ని ఉపయోగించుకొని వాటిని కొనుగోలు చేశారు.వాస్తవానికి ఈ మిస్సైల్స్ కొద్దిరోజుల కిందటే భారత్‌కు చేరుకోగా.. ప్రస్తుతం పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సరిద్దులకు తరలిస్తున్నారు. ఈ మిస్సైల్స్ ఫైటర్ జెట్స్, ఛాపర్స్, డ్రోన్స్‌ని కూల్చొచ్చు. దాదాపు రూ.260 కోట్ల



వ్యయంతో సైన్యం ఈ మిస్సైల్స్‌ని కొనుగోలు చేసింది. ఈ మిస్సైల్ పశ్చిమ సెక్టార్‌లో సరిహద్దుల్లో వాడేందుకు అనువుగా ఉండనున్నాయి. ఇవి ఇప్పటికే వాయుసేన అమ్ములపొదిలో ఉన్నాయి. ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కింద ఇటీవల కాలంలో ఆయుధాల విడిభాగాలు సైతం దిగుమతి చేసుకుంటున్నారు. దళాలను యుద్ధ సన్నద్ధతగా ఉంచేందుకు ఉపయోగపడుతున్నాయి. తాజాగా 48 లాంచర్లు, 90 ఇగ్లా-ఎస్ క్షిపణుల కోసం సైన్యం టెండర్ విడుదల చేసింది. వీటిని ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కిందే కొనుగోలు చేయనున్నారు. వీటితో పాటు తర్వాతి తరం ఇగ్లాలపై సైతం రక్షణశాఖ దృష్టి సారించింది. వీటికి లేజర్‌బీమ్ రైడింగ్ సామర్థ్యం ఉండడం విశేషం. 1990 నుంచి ఇగ్లా మిస్సైల్స్‌ని సైన్యం వినియోగిస్తున్నది. దేశీయంగా ఉన్న సంస్థలు వీటిల్లో మార్పుతో ఇగ్లా-ఎస్ వెర్షన్ రెడీ చేశాయి. పాక్ సైన్యం పలు రకాల డ్రోన్లు, యూఏవీలు వినియోగిస్తున్న నేపథ్యంలో.. ఇగ్లా-ఎస్ మిస్సైల్ అవసరం భారత్‌కు ఎక్కువగా ఉండొచ్చని అంచనా. దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్‌కి చెందిన మార్క్-1ని సైన్యం మోహరించనున్నది. ఇది ఎనిమిది కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నుంచి డ్రోన్స్‌ని అడ్డుకునే సామర్థ్యం ఉంది. ఈ వ్యవస్థలో డ్రోన్‌లను కూల్చే లేజర్ టెక్నాలజీ ఉంది. ఇటీవల జమ్మూలో ఈ వ్యవస్థను ఉపయోగించి పాకిస్తాన్ సైన్యం డ్రోన్‌ను ఆర్మీ వైమానిక రక్షణ విభాగం కూల్చివేసింది.

# ఒత్తిడితో ప్రాణాలు చిత్తు!

**-ఐదేండ్లలో 119 మంది వైద్య విద్యార్థుల ఆత్మహత్య**
**-1,116 మంది మెడిసిన్ స్టూడెంట్ల డ్రాపౌట్**
**-ఆర్టీఐ ప్రశ్నకు ఎన్ఎంసీ షాకింగ్ సమాధానం**

హైదరాబాద్, మే 4 -ప్రజా స్వేచ్ఛ

ఒత్తిడికి వైద్య విద్యార్థులు చిత్తవుతున్నారు. ఒత్తిడిని అధిగమించలేక తీవ్ర నిరాశ, నిస్పృహలతో చిన్న వయసులోనే ఆత్మహత్యలు చేసుకుని జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారు. పోటీ వాతావరణం, పరీక్షల్లో ఫెయిల్ అవుతామనే భయం, ఆత్మన్యూనత, భయం, ఒత్తిడి పని వేళలు, అకడమిక్ సిలబస్ ఒత్తిడి, విశ్రాంతి లేకపోవడం, ప్రతికూల పని వాతావరణం ఆత్మహత్యలకు కారణం అవుతున్నది. యునైటెడ్ డాక్టర్ల ఫ్రంట్(యూడీఎఫ్) ఆర్టీఐ ద్వారా అడిగిన ప్రశ్నకు నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) ఇచ్చిన సమాధానంలో వైద్య విద్యార్థుల ఆత్మహత్యలపై సంచలన విషయాలు వెలుగుచూశాయి. గత ఐదేండ్లలో దేశవ్యాప్తంగా 119 మంది వైద్య విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఎన్ఎంసీ స్పష్టం చేసింది. వీరిలో 64 మంది ఎంబీబీఎస్, 55 మంది ఎండీ/ఎంఎస్ చదువుతున్న విద్యార్థులు ఉన్నట్టు




వెల్లడించింది. ఈ ఐదేండ్ల వ్యవధిలోనే దేశంలోని 512 కాలేజీల్లో 1,116 మంది వైద్య విద్యార్థులు డ్రాపౌట్ అయినట్టు ఎన్ఎంసీ స్పష్టం చేసింది. వీరిలో 160 మంది ఎంబీబీఎస్, 956 మంది పీజీ విద్యార్థులు ఉన్నట్టు తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా ఆయా మెడికల్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ నిర్లక్ష్యంపై గ్రీవెన్స్‌లకు 1,680 ఫిర్యాదులు అందినట్టు ఎన్ఎంసీ పేర్కొంది. హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా యువ వైద్యుల్లో పనిభారం తగ్గించడం పట్ల నిర్లక్ష్యం, మానసిక ఒత్తిళ్లను గుర్తించడంలో ఉదాసీనత కారణంగా ఈ పరిస్థితి నెలకొన్నదని వైద్య నిపుణులు చెప్తున్నారు. కళాశాలల్లో ర్యాగింగ్, వేధింపులపై కఠినంగా వ్యవహరించడం, ఒత్తిడి గురయ్యే విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించడం, యోగా, మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి వైద్య కళాశాలల్లో ప్రత్యేకంగా నిపుణులను నియమించడం, ఆత్మ న్యూనత భావాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం తదితర కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ఆత్మహత్యలను నివారించే అవకాశం ఉన్నది.

**మానసిక ప్రోత్సాహం అందించాలి**

కఠినమైన సిలబస్, ఎగ్జామ్స్‌లో ఫెయిల్ అవుతామన్న భయం, పరీక్షల ఒత్తిడి వైద్య విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్నాయి. విద్యార్థులు ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతి మెడికల్ కాలేజీలో మెంటల్ హెల్త్ సెల్స్, కౌన్సెలింగ్ ఫెసిలిటీలు ఏర్పాటు చేయాలి. యోగా, ధ్యానం, ఆటలు, హాలీడేలు వంటి రిఫ్రెష్ యాక్టివిటీలను ప్రోత్సహించాలి. విద్యార్థుల ఒత్తిడిని అధ్యాపకులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రేమతో మానసిక ప్రోత్సాహం అందించాలి. విద్యార్థులు సమయానికి నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక వ్యాయామం అలవర్చుకోవాలి. ఆత్మన్యూనత భావనలు కలిగి ఉన్న విద్యార్థులకు ప్రొఫెషనల్ సాయాన్ని అందించాలి.

## సంపాదకీయం

# తెగుతున్న బంధాలు

మెదడు పనిచేసే స్థాయి పెరుగుతోంది. హృదయం స్పందించే స్థాయి తరుగుతోంది. సౌకర్యాలు పెరుగుతున్నాయి. సాంగత్యాలు తగ్గుతున్నాయి. కొత్త కొత్త వస్తువుల ఆవిష్కరణ. మనస్సు విప్పుకోవటం తిరస్కరణ. ఆధునికత ఆకాశన్నంటుతోంటే, అనుబంధాలు అడుగంటి పోతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు.. అనారోగ్యాల దేహాలు. ఆస్తుల విలువలు పెరిగాయి. సంబంధాల మధ్య విలువలు తరిగాయి. వీటికి కారణాలను రెండు వందలయేండ్ల క్రితమే జన్మించిన మహామేధావి మార్క్స్ వివరించాడు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని. ప్రతి చోటా అది సత్యమని రుజువవుతూనే ఉంది. కానీ ఆ రకమైన సంబంధాల నుండి బయటపడే ప్రయత్నం, తపన సరిగా జరగడమే లేదు. ఇంకా అనేక భ్రమలలో కొనసాగడమే దీనికి కారణం. ఆపదో, విపత్తో, దుర్మార్గమో జరిగినప్పుడు మాత్రమే ఏమిటీ దారుణమని విస్మయపడతాం. తర్వాత మరచిపోతాం. కానీ ఎలాంటి అమానవీయ సంబంధాలలోకి మనం నెట్టబడుతున్నామో ఆలోచించం. ఇదిగో ఈ చిన్న సంఘటన. మన పిల్లలలో ఎలాంటి భావనలు పాదుకొల్పుతున్నామో అవగాహన చేయిస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా ఆంగ్ల ప్రశ్నాపత్రంలో 'అమ్మకు నచ్చేవి.. నచ్చని వాటి గురించి రాయమని ఒక ప్రశ్న ఇచ్చారు. దానికి ఆ విద్యార్థిని 'అమ్మకు నచ్చనిది %-% నాయనమ్మ, తాతయ్య' అని రాయడం జరిగింది. ఎంత స్పష్టంగా ఆ చిన్నారి రాసింది! వృద్ధాప్యంలో తల్లిదండ్రులు, అత్తమామలు ఎంతో భారంగా మారారని, వారి పట్ల ప్రేమ ఎలా ఉన్నదో ఆ విద్యార్థిని ద్వారా అర్థమవుతుంది. మానవ సంబంధాల్లో వచ్చిన మార్పు తెలిపేందుకు ఈ ఒక్క సమాధానం చాలదూ! ఎప్పటి నుంచో మానవ సంబంధాలలో మార్పు వచ్చినప్పటికీ, వ్యక్తం చేయటం, అంత దుర్మార్గంగా ఆచరించడటం తప్పనే భావన ఒకటి ఉండేది. ఇప్పుడలాంటిదేమీ లేదు.

కనిపెంచిన తల్లిదండ్రులను సైతం, చూడలేక గెంటివేయటం, చంపివేయడమూ మనం చూస్తున్నాం. జీవితాంతమూ కలిసి ఉంటామని ప్రమాణాలు చేసిన వివాహ సంబంధాలూ తెంచేసుకోటమే కాదు, చంపేసుకోవటమూ చాలా తేలిక వ్యవహారంగా మారిపోయింది. భార్యలను చంపుతున్న భర్తలు, భర్తలనుచంపుతున్న భార్యలు. ఈ మధ్య నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ వివాహిత థ్రిల్లర్ సినిమాను తలపించేలా భర్తను ప్రియుడి చేత చంపించి ఆ తర్వాత భర్తపై రసాయనికదాడి జరిగిందని తానే ఫిర్యాదుచేసింది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో ఓ మహిళ తన ప్రియుడితో కలసి భర్తను హత్య చేయించింది. చిత్తూరు జిల్లా పుత్తూరులో కిరాయి హంతకులతో ఓ వైద్యుడు భార్యను హత్య చేయించాడు. భార్యను చంపడానికి సుపారీ ఇస్తాడొకడు. మత్తు మందిచ్చి గొంతు నులుముతాడొకడు. భర్తను చంపడానికి ప్రియుడితో పథకం వేస్తుందొకరు. ఇలా రోజురోజుకు ఈ మానవ సంబంధాల విధ్వంస చిత్రాలు మన కళ్లెదుట కనిపిస్తూనే ఉన్నాయి.

మానవ విలువలు, సామాజిక కట్టుబాట్ల కంటే, శారీరక సుఖాలకు సౌకర్యాలకు ప్రాధాన్యం పెరిగింది. విలాసవంతమైన జీవనం, డబ్బు, ఖరీదైన వస్తువులపట్ల మోజు, అధికారం, ఇతర ప్రయోజనాలే ప్రధానమైపోయాయి. దానికి తోడు సినిమాలు, సీరియళ్లు, సెల్‌ఫోన్లు, మీడియా ప్రభావాలు విపరీతంగా పెరిగాయి. ఆధునిక జీవనశైలి భ్రమల్లోపడి కొట్టుకుపోతున్నారు. కుటుంబాల్లో పర్యవేక్షణ తగ్గడం, సభ్యుల మధ్య సంభాషణలూ కొరవడటం ఆరోగ్య సమస్యలూ కొన్ని కారణాలు. ప్రధానంగా ఆర్థికపరమైన అంశాలే అధిక ప్రభావంగా పనిచేస్తున్నాయి. మనుషుల మధ్య సంబంధాలు వస్తు, సౌకర్యాల బంధాలుగా మారిపోయాయి. ఒక వస్తువును వాడుకొని వొదిలేసే, విసిరేసే పద్ధతిలోనే మనుషులనూ వాడుకొని వొదిలేయటం, లేదా చంపేయటం వరకూ వచ్చేసింది. మన విద్యా వ్యవస్థ కూడా యువతను ఆర్థిక కార్యకలాపాల ప్రాధాన్యంలోకే నెడుతున్నది. ఆదాయాల లేమి, అవకాశాల కొరత కూడా మనుషుల్ని వొత్తిడిలోకి నెట్టి, మానసిక అనారోగ్యానికి గురిచేస్తున్నది.

అందుకే కవయిత్రి జరీనాబేగం ఇలా అంటారు. "ఒక సంబంధం, ఇష్టాఇష్టాలకు మధ్య కాదు, ప్రణాళికలకు - పథకాలకు మధ్య / ఒక ఒప్పందం బంధాలకి, బంధుత్వాలకి మధ్య కాదు. అవకాశాలకు, అవసరాలకూ మధ్య / ఒక సమైక్యతా భావం - కుటుంబానికీ కుటుంబానికీ మధ్య కాదు. డబ్బుకూ హోదాకు మధ్య. / ఒక అవగాహన - మనిషికీ మనిషికీ మధ్య కాదు. ఆస్తులకూ అంతస్తులకు మధ్య. / అసలు విలువలు జీవితం నుండి వేరయి, జీవన ప్రమాణాలకే పరిమితమైనపుడు, ఆర్ద్రత కూడా హృదయాన్ని విడిచి, ఆ మనిషిని శుష్క ఎడారిగా మిగులుస్తుంది". మానవ విలువలు కోల్పోయి, మనిషి మనిషి కాకుండా పోయాక, ఎన్ని సమకూరినా ఏం లాభం! ఈ తిరోగమన సమాజాన్ని మార్చడమే మన ముందున్న కర్తవ్యం.

# శాంతి కోసం ఎదురు చూపు



మణిపూర్ విధ్వంసానికి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్ల కాలం ఎన్నో విషాదకర సంఘటనలకు, మానవతా సంక్షోభానికి సాక్ష్యంగా నిలిచింది. రెండు తెగల మధ్య మతోన్మాద రాజకీయం సృష్టించిన విధ్వంసక క్రీడలో అమాయక ప్రజలు ఊచకోతకు గురైన మే 3వ తేదీ చరిత్రలో ఓ చేదు జ్ఞాపకం. ఒకప్పుడు ప్రశాంతంగా ఉండే ఈ రాష్ట్రం, ఇప్పుడు భయం, అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతోంది. తెగల మధ్య నెలకొన్న వైషమ్యాలతో ఎన్నో కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోగా, మరెన్నో జీవితాలు శాశ్వతంగా గాయపడ్డాయి. ఈ ఘర్షణ దాని సామాజిక నిర్మాణాన్ని విచ్ఛిన్నం చేసి, రాష్ట్రాన్ని దీర్ఘకాలిక మానవతా సంక్షోభంలోకి నెట్టివేసింది. గత రెండేళ్లలో ఏం జరిగిందో ఒకసారి గుర్తు చేసుకుంటే, ఈ అల్లర్ల వెనుకనున్న శక్తులెవరో అర్థమవుతుంది. మెయిటీ, కుకీ తెగల మధ్య మొదలైన ఘర్షణలు తారాస్థాయికి చేరాయి. ఇళ్లు, చర్చిలు, ఆస్తులు ధ్వంసమయ్యాయి, స్త్రీలపై అత్యాచారం జరిగింది. మహిళలు, పిల్లలు సైతం హింసకు గురయ్యారు. 70వేల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులవ్వగా, 260మందికి పైగా మరణించారు. వందలాది ఇళ్లు, గ్రామాలు బూడిదయ్యాయి. నిరాశ్రయులైన ప్రజలు ఇప్పటికీ కొండలు, లోయలలోని సహాయ శిబిరాల్లో మగ్గుతున్నారు. వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. 'హింస ఎప్పుడూ పరిష్కారం కాదు, అది కేవలం విధ్వంసాన్ని మాత్రమే తెస్తుంది' అంటారు గాంధీజీ. ఈ హింస మణిపూర్‌లో కూడా విధ్వంసాన్నే సృష్టించింది. ఇప్పటికీ సాధారణ పరిస్థితులు నెలకొనలేదు.

రాష్ట్రంలోని రెండు ప్రధాన తెగల మధ్య పరస్పర అపనమ్మకం అనే అగాథం చాలా లోతుగా ఏర్పడింది. ఫలితంగా మణిపూర్ సమాజం తీవ్రంగా నష్టపోయింది. తరతరాలుగా కలిసి జీవించిన ప్రజల మధ్య అవిశ్వాసం పెరిగిపోయింది. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. విద్య, వైద్యం వంటి ముఖ్యమైన రంగాలు కుంటుబడ్డాయి. భవిష్యత్తు తరాల మీద ఈ హింస యొక్క ప్రభావం చాలా కాలం పాటు ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ మొత్తం వ్యవహారాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ఘోరంగా విఫలమైంది. అల్లర్లను నివారించడానికి అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి ఒక తెగకు ప్రతినిధిగా వ్యవహరించారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటికీ నిమ్మకునీరెత్తినట్లుగానే వుంది. ఇంత విధ్వంసం జరిగినా ప్రధాని మోడీ ఆ రాష్ట్రంవైపు కన్నెతి చూడకపోవడం వారి నిర్లక్ష్య ధోరణికి అద్దంపడుతోంది. ప్రతిపక్ష పార్టీలు, మానవహక్కుల సంస్థలు, సుప్రీంకోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ శాంతిని నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం ఇప్పటికీ చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదన్నది సుస్పష్టం. ఆ రాష్ట్ర ప్రజలకన్నా తమ సొంత రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్నట్లుగా వారి వ్యవహారశైలి కనిపిస్తోంది. 'గతం నుండి నేర్చుకోని వారు దానిని పునరావృతం చేయడానికి ఖచ్చితంగా సిద్ధంగా ఉంటారు' అని స్పానిష్-అమెరికన్ తత్వవేత్త జార్జ్ శాంటాయన అంటారు. ఈ సంఘటనలు మణిపూర్‌లో పునరావృతం కాకూడదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో, శాంతి స్థాపన, బాధితులకు న్యాయం చేకూర్చడం అత్యంత ఆవశ్యకం. నిష్పక్షపాతంగా విచారణ జరిపి, హింసకు కారకులైన వారిని శిక్షించాలి. నిరాశ్రయులైన వారికి పునరావాసం కల్పించాలి. ఇక్కడి ప్రజల మధ్య సయోధ్య కుదిర్చేందుకు చర్యలు చేపట్టాలి. 'న్యాయం ఆలస్యం అయితే, న్యాయం నిరాకరించినట్లే' అంటారు మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్. రెండేళ్లపాటు మణిపూర్‌కు కేంద్రప్రభుత్వం చేసిన అన్యాయాన్ని సరిదిద్దడం అంత సులభం కాదు. 'ఎక్కడ అన్యాయం జరుగుతుందో, అక్కడ తిరుగుబాటనేది ఒక కర్తవ్యం' అంటారు థామస్ జెఫర్సన్. బాధితులకు న్యాయం జరగాలి. స్థానికంగా వున్న వివిధ తెగల ప్రతినిధులతో చర్చలు జరపడం ద్వారా ఇప్పటికే తగిలిన గాయాలను మాన్పేందుకు చర్యలు తీసుకోవాలి. సాధారణ పరిస్థితులు పునరుద్ధరించేందుకు, శాంతి సామరస్యతను పాదుగొలిపేందుకు న్యాయమైన పరిష్కారాలను కనుగొనడానికి అన్ని రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకోవాలి. నిర్దిష్ట కాలవ్యవధిలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. శాంతికోసం ఎదురుచూస్తోన్న ఆ ప్రజల హక్కులకు రక్షణగా నిలవాలి. అప్పుడే మణిపూర్ తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందగలదు.

# పహల్గాం దాడి భద్రతా వైఫల్యమే

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- వాణిజ్య చర్చల్లో అమెరికా షరతులను అంగీకరించొద్దు
- జనగణన షెడ్యూల్ ప్రకటించాలి : సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో తీర్మానం



**న్యూఢిల్లీ మే 4 - ప్రజా స్వేచ్ఛ**

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి భద్రతా వైఫల్యమేనని సీపీఐ (ఎం) విమర్శించింది. ఉగ్రవాదుల ఇండ్లను కూల్చివేయడం వల్ల అమాయక కుటుంబాల పై ప్రభావం చూపుతుందని, కాబట్టి అలాంటి చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి సూచించింది. పాక్‌పై సైనికచర్య విషయంలో ఆచీతూచి వ్యవహరించాలని కోరింది. జనగణన షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేసింది. వక్ఫ్ చట్టం వచ్చిన తర్వాత మైనారిటీలపై దాడులు పెరిగాయని, ముస్లింల ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. గవర్నర్ల అధికారాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను తప్పుపట్టింది. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేసింది. అమెరికా విధించిన సుంకాల విషయంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న లొంగుబాటు వైఖరిని ఎండగట్టింది. వాణిజ్య చర్చల సందర్భంగా అమెరికా విధించే షరతులకు తలొగ్గవద్దని హితవు పలికింది. బీహార్ శాసనసభ ఎన్నికలకు సన్నాహకంగా మహాగట్‌బంధన్ భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుపుతున్నామని తెలిపింది. సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో శనివారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఆ వివరాలతో ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేసింది. 26 మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న పహల్గాం ఉగ్రదాడిని పొలిట్‌బ్యూరో ఖండించింది. మృతుల కుటుంబాలకు సంతాప సూచకంగా నిమిషం పాటు మౌనం పాటించింది.

**పహల్గాం ఉగ్రదాడిపై**

పహల్గాంలో 26 మందిని పొట్టన పెట్టుకున్న భయానకమైన ఉగ్రవాదుల దాడిని ఖండించేందుకు, విచారం వ్యక్తం చేసేందుకు దేశం యావత్తూ ఏకమైంది. హంతకులను శిక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలి. ఒక పెద్ద భద్రతా లోపం కారణంగానే ఉగ్రదాడి జరిగింది. దీనిపై విచారణ జరిపి బాధ్యులను గుర్తించి పరిష్కార చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అత్యంత ముఖ్యమైన విషయమేమంటే కాశ్మీర్ ప్రజలు ఈ ఉగ్రదాడిని నిరసిస్తూ, ఖండిస్తూ ముందుకు వచ్చారు. లోయలో జన జీవనం స్తంభించింది. జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాద శక్తులను ఒంటరిని చేయడానికి ప్రజలందరూ ఏకతాటి పైకి వచ్చారు. ఉగ్రవాదుల ఇండ్లు కూల్చడం వంటి చర్యలు చేపట్టకూడదు. ఎందుకంటే అవి అమాయక కుటుంబాలపై ప్రభావం చూపుతాయి. ప్రజలను దూరం చేస్తాయి. ముస్లింలు, కాశ్మీరీలపై సామాజిక మాధ్యమాలలో జరుగుతున్న ద్వేష పూరిత ప్రచారాన్ని, పౌరులపై జరుగుతున్న వ్యక్తిగత దాడులను పొలిట్‌బ్యూరో ఖండించింది. ఇలాంటి మతోన్మాద శక్తులు ప్రజలను విడదీయాలన్న ఉగ్రవాద లక్ష్యానికి ఊతం ఇవ్వడానికి మాత్రమే దోహదపడతాయి. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద సంస్థలను అణచివేయడానికి ప్రభుత్వం కొన్ని దౌత్యపరమైన చర్యలు తీసుకుంది. దాడికి పాల్పడిన వారిని, కుట్రదారులను గుర్తించి అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టడానికి ప్రభుత్వం ఓ పత్రాన్ని రూపొందించాలి. అవసరమైన జోక్యం చేసుకోవడానికి దానిని ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) దృష్టికి తీసికెళ్లాలి. సీమాంతర ఉగ్రవాదాన్ని అడ్డుకోవడానికి, నిరోధించడానికి సైనిక చర్య ఉపయోగపడుతుందా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించాలి.

# ఎన్‌హెచ్ ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనండి

- మంత్రి కోమటిరెడ్డికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ లేఖ





**హైదరాబాద్ మే 4 -ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ రాష్ట్రంలోని ఆసిఫాబాద్, హైదరాబాద్ జిల్లాలో సోమవారం జరగనున్న జాతీయ రహదారుల ప్రాజెక్టుల శంకుస్థాపన, ఆ శాఖకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ మేరకు ఆదివారం లేఖ రాశారు. గడ్కరీ ఢిల్లీ నుంచి సోమవారం 8 గంటలకు బేగంపేట్ విమానశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆసిఫాబాద్ జిల్లాకు చేరుకుంటారు. జాతీయ రహదారికి శంకుస్థాపన అనంతరం ఆయన హైదరాబాద్‌కు చేరుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# పొద్దున ఎండ సాయంత్రం గాలివాన.. తెలంగాణలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు...!!






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-వచ్చే నాలుగు రోజులు గాలిదుమారాలే
-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే చాన్స్
-ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
-టెంపరేచర్లు 40 డిగ్రీలకు దిగివస్తాయని వెల్లడి

హైదరాబాద్ :ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓ వైపు పొద్దున ఎండలు దంచి కొడుతున్నా.. సాయంత్రం కాగానే వాతావరణం ఒక్కసారిగా మారిపోతున్నది. గాలి దుమారంతోపాటు వర్షాలు కురుస్తున్నాయి. సుడిగాలులు భయపెట్టిస్తున్నాయి. కొన్ని చోట్ల వడగండ్లు పడుతున్నాయి. శుక్రవారం యాదాద్రి జిల్లా భువనగిరిలోని స్వర్ణగిరితోపాటు పలు జిల్లాల్లో గాలి దుమారం బీభత్సం సృష్టించింది. ఆ ఈదురుగాలుల ధాటికి స్వర్ణగిరిలో భవనాల అద్దాలు పగిలిపోయాయంటేనే గాలి తీవ్రత ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అయితే, మరో 4 రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీవ్రమైన వేగంతో గాలిదుమారాలు వీస్తాయని వార్నింగ్ ఇచ్చింది. పలు జిల్లాలకు ఈదురుగాలుల వర్షాలపై ఆరెంజ్ అలర్ట్లు జారీ చేసింది. ఆదివారం, సోమవారాల్లో ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. మంగళ, బుధవారా ల్లో ఆయా జిల్లాలతో పాటు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకూ ఆరెంజ్ అలర్ట్లు ఇష్యూ చేసింది.ఆయా జిల్లాల్లో ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని హెచ్చరించింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్లు జారీ చేసిన ఐఎండీ.. ఈదురుగాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. అన్ని జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడుతాయని పేర్కొన్నది. హైదరాబాద్ నగరంలోనూ 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, మోస్తరు వర్షాలు పడుతాయని వెల్లడించింది.

**-నిరుడుతో పోలిస్తే ఎండలు తక్కువే**

ఎండలు తీవ్రంగానే ఉంటున్నా.. నిరుడు ఇదే టైంతో పోలిస్తే కొంచెం తక్కువగానే ఉన్నట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నిరుడు ఇదే తేదీన గరిష్ట ఉష్ణోగ్రత లు 46 డిగ్రీల మార్కు దాటేశాయి. నిరుడు ఇదే డేట్రోజున 11 జిల్లాల్లో 46 డిగ్రీలకుపైగా టెంపరేచర్లు రికార్డు కాగా.. అత్యధికంగా 46.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో 9 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగానే రికార్డయ్యాయి.కానీ, ఈ ఏడాది మే 3న రికార్డయిన అత్యధిక టెంపరేచర్ 43.9 డిగ్రీలు. 6 జిల్లాల్లో 43 డిగ్రీల కుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.5 జిల్లాల్లో 42 డిగ్రీలకు పైగా నమోదుకాగా.. మిగతా జిల్లాల్లో 40 నుంచి 41.9 డిగ్రీల మధ్య రికార్డయ్యాయి. రాబోయే 4 రోజులు ఉష్ణోగ్రతలు మరింత తగ్గుముఖం పడుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. 40 డిగ్రీలకు దిగి వస్తాయని పేర్కొన్నది. కాగా, హైదరాబాద్ సిటీలో శనివారం పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది.

# చర్చలకు రండి:మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్:ప్రజా స్వేచ్ఛ

తెలంగాణలో ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగించేందు కు కార్మికులు రెడీ అయ్యా రు. ఈ నెల 07 నుంచి సమ్మెకు దిగనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం అని తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండు పరిసరాలను సందర్శించి, ప్రయాణి కులతో ముచ్చటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం, సీఎం ఆదేశాల మేరకు 5, 6 తేదీల్లో కార్మికులు ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని అన్నారు.ఆర్టీసీ సంస్థ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. 10 సంవత్సరాలుగా ఆర్టీసీ నిర్వీర్యం అయిపోయింది. ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుంది. కార్మి కులు కూడా సహకరించాలి అని కోరారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం అనే



మూడు ముఖ్య ఉద్దేశాల మీద సంస్థ నడుస్తోంది. రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ఆర్టీసీ ఇప్పుడే ముందుకు వెళ్తున్న తరుణంలో మూ లిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు ఇబ్బందికర పరిస్థితులు తేవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# బోరంచ పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం ఉపాధ్యక్షులు నాగభూషణం కురుమ కుటుంబ సభ్యులు

ప్రజా స్వేచ్ఛ...

అందోల్ నియోజకవర్గం కురుమ సంగం ఉపాధ్యక్షులు నాగభూషణం కురుమ బోరంచ పోచమ్మతల్లి మొక్కులో భాగంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమం కు రాయికోడ్ మండలం లోని బంధుమిత్రులు కులమతాలకు అతీతంగా భారీగా హాజరై దుందాం గా దావత్ చేసుకొని ఒకరికి ఒకరు ఆప్యాతతో పలకరించుకొని నాగభూషణం గారీ కుటుంబానికి ఆదేవుడు పోచమ్మతల్లి ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో చల్లగా నిండు నూరేళ్లు చూడాలని వచ్చిన ప్రతి ఒక్కరు దీవించారు ఈయొక్క కార్యక్రమం కు ముఖ్య అతితులుగా మాజి



జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్, తాజా మాజీ మండల విద్య అధికారి అంజయ్య సార్ మాజీ సర్పంచ్ ఇటికెపల్లి నవీన్,మిత్రులు, పతురుసబ్,,నాగ్వర్ సంగన్న, విట్టల్, జహీర్, రాజీవ్, టీవీ 9 కెమెరామ్యాన్, జంగి శ్రీకాంత్,రాగపూర్ సలీం, రమేష్,యూసుపూర్ చంద్రశేఖర్ రెడ్డి. జర్నలిస్ట్ శేఖర్, రాయికోడ్ శివకుమార్, మాటూర్ పతురుసబ్, నాగ్వర్ మాజీ సర్పంచ్ పాండు, పసియొద్దీన్,విట్టల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరి, నాగ్వర్ అనిల్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ రాయికోడ్ మండలం అధ్యక్షులు శ్రీకాంత్, రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాయిపల్లి కృష్ణ, పెద్దలోడి మొగులన్న, బంధువులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈయొక్క కార్యక్రమం కు హాజరైన ప్రతి ఒక్కరికి అందోల్ నియోజకవర్గం కురుమ సంగం ఉపాధ్యక్షులు నాగభూషణం కురమ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు

# భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం.

## మండల కార్యదర్శిగా మద్రి నాగరాజు యాదవ్.



నల్లబెల్లి, ప్రజా స్వేచ్ఛ

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని సంఘటన సంరక్షణ పర్వ్ లో భాగంగా జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్. జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. సూచనల మేరకు నల్లబెల్లి మండలంలో ఆదివారం పూర్తిస్థాయిలో బీజేపీ మండల కమిటీని ఎంపిక చేయడం జరిగిందని బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ఉపాధ్యక్షులుగా గుర్రపు నరేష్.సింగిరెడ్డి యాదగిరి.బత్తిని కుమారస్వామి.భూక్యా మైభూ. ప్రధానకార్యదర్శులుగా గుగులోతు తిరుపతి.ఈర్ల నాగరాజు.కార్యదర్శులుగా బూర కృష్ణ గౌడ్.మద్రి నాగరాజు యాదవ్.గుంపుల రాజు.పున్నం కృష్ణ మూర్తి. కోశాధికారిగా మురికి మనోహర్ రావు తో సహా 23మంది మండల కార్యవర్గ సభ్యులుగా ఎంపిక అవ్వడం జరిగిదన్నారు.ఎన్నికైన ప్రతి మండల కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు.

# కింది ఫ్లోర్ లో డబుల్ బెడ్రూమ్ ఇప్పించండి సారు.

## సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల ,ప్రజా స్వేచ్ఛ

జగిత్యాల పట్టణానికి చెందిన ఓ దివ్యాంగుడికి ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు రెండవ ఫ్లోర్ లో రాగా సదరు దివ్యాంగుడు ఆదివారం దివ్యాంగ సంఘ నాయకుడు అస్గర్ మహమ్మద్ ఖాన్ తో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ ను కలిశారు. దీంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మంజూరైన ఇంటిని కింది ఫ్లోర్ కి మార్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దివ్యాంగ సంఘ నాయకుడు అస్గర్ మహమ్మద్ ఖాన్ ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్రూమ్ ల్లో ఎవరైనా దివ్యాంగులకు మొదటి, రెండవ ఫ్లోర్ లో ఇళ్లు వస్తే వారికి కింది ఫ్లోర్ మార్చడానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సానుకూలంగా ఉన్నారని తెలిపారు

# చదువులో రాణించిన ఆణిముత్యాలకు సన్మానం



ఎల్లారెడ్డిపేట,ప్రజాస్వేచ్ఛ

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామం పూసల సంఘం సభ్యుల పిల్లలు చదువులో రాణించి మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తున్న సందర్భంగా వారిని సన్మానించడానికి గొల్లపల్లి పూసల సంఘం కుల పెద్దలు ముందుకు వచ్చారు అందుకు ఈరోజు అనగా ఆదివారం రోజున చదువులో రాణించి మంచి మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులను గొల్లపల్లి పూసల సంఘం వారు సన్మానించారు భవిష్యత్తులో కూడా అన్ని రంగాల్లో రాణించి పూసల కులస్తులకు గొల్లపల్లి పూసల సంఘానికి పేరు ప్రతిష్ట తేవాలని తెలిపారు అందులో మూలంగా గొల్లపల్లి పూసల సంఘం గౌరవ అధ్యక్షులు మద్దివేణి లక్ష్మణ్ మాట్లాడుతూ పూసల కులస్తుల పిల్లలు అన్ని రంగాలు రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో గొల్లపల్లి పూసల సంఘం గౌరవ అధ్యక్షులు మద్దివేని లక్ష్మణ్ అధ్యక్షులు మద్ది వేణి కృష్ణ కోశాధికారి మద్దివేణి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి మద్ది వేణి దేవేందర్ ఉపాధ్యక్షులు కోనేటి సతీష్ మద్దివేణి శ్రీనువాసు గుడ్ల శ్రీనివాస్ ముద్ర కోల శ్రీనివాస్ ముద్ర కోళ తిరుపతి సంయుక్త కార్యదర్శి మద్ది వేణి శ్రీనివాస్ ముద్రకోల కృష్ణ ముఖ్య సలహాదారుడు చీర లక్ష్మణ్ ప్రచార కార్యదర్శి ముద్రకొల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు ముద్రకోల రమేష్ సిర్ల తిరుపతి ముద్ర కోల శంకర్ ముద్రకోల దేవయ్య సోషల్ మీడియా కన్వీనర్ ముద్ర కోల కృష్ణ గొల్లపల్లి పూసల సభ్యులందరూ మహిళా సభ్యులందరూ పాల్గొన్నారు

# వేడిని తట్టుకోవడానికి ట్రెండీ హెయిర్ స్టైల్స్

**బషీర్ బాగ్, ప్రజా స్వేచ్ఛ**
వేడిని తట్టుకోవడానికి ట్రెండీ హెయిర్ స్టైల్స్ డైసన్లో గ్లోబల్ హెడ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అమీ జాన్సన్, ట్రెండ్లో ఉంటూనే తమ జుట్టును రక్షించుకునేందుకు తన టాప్ సమ్మర్ హెయిర్ స్టైల్స్ ను వివరించారు.సొగసైన హై పోనీటైల్ ఎత్తైన, సొగసైన పోనీటైల్ అనేది అల్టిమేట్ పవర్ లుక్- శుభ్రంగా, స్టైలిష్గా వెచ్చని వాతావరణానికి సరైనది. ఇది పాలిష్ ఫినిషింగ్ ఇస్తూ తమ మెడ నుంచి జుట్టును దూరంగా ఉంచుతుందనీ పేర్కొంది.తడిగా లేదా టవల్తో ఆరబెట్టిన జుట్టుతో ప్రారంభించి, స్ట్రెయిట్నర్ ఉపయోగించి మృదువైన ఫినిషింగ్ కోసం పాయలుగా చేసుకోండనీ, తమ తలను కిందకు వంచి, తమ జుట్టు మొత్తాన్ని మాడు వద్ద సేకరించండి. ఏదైనా చిక్కులు ఉంటే వాటిని తీసేందుకు సన్నని సందుల దంతాల దువ్వెనను ఉపయోగిస్తూ, బలమైన ఎలాస్టిక్తో దాన్ని కట్టుకోండనీ పేర్కొంది.పోనీటైల్ నుంచి జుట్టు చిన్న భాగాన్ని తీసుకొని, జుట్టు ముడిని దాచేందుకు బేస్ చుట్టూ చుట్టండి. అనంతరం బాబీ పిన్తో దాన్ని సెక్యూర్ చేసుకోండనీ అదనపు మెరుపు కోసం హెయిర్ స్ప్రే లేదా సీరం లాంటి తేలికపాటి మిస్ట్తో పూర్తి చేయండనీ ముచ్చటైన మెలిదిప్పిన కొప్పు వేసవికి సరైనదనీ వెల్లడించింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు ఊటుకూరు రంజిత్.

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ దొడ్డ మాధవి.**



**కొనిజర్ల ,ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేని శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కొనిజర్ల మండలం సత్తిబాబు గ్రామపంచాయతీకి చెందిన కనగంటి భద్రమ్మకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను సుమారు 47 వేల రూపాయలను చెక్కులను అందజేసిన కాంగ్రెస్ మండల నాయకులు ఊటుకూరు రంజిత్. పెద్దగోపతి మాజీ సర్పంచ్ దొడ్డ మాధవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో పేద బడుగు బలహీన వర్గాలు అందరూ కూడా సంతోషంగా ఉన్నారని, ఎల్లవేళలా ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు నక్క వెంకటేశ్వర్లు తడికమల్ల సుధాకర్ ఊట్కూరు వెంకట్ బొడ్డు కుమార్ ఆర్కే బండి వెంకటేశ్వర్లు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగీరథ జయంతి వేడుకలు



**గోపాల్ పేట్ ప్రజా స్వేచ్ఛ**
మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా సాగరులు మహర్షి భగీరథ జయంతి వేడుకలను భగీరథులు (సాగరులు) ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆదివారం భగీరథ మహర్షి స్తూపం దగ్గర ఉప్పర సంఘం మండల అధ్యక్షులు విష్ణు సాగర్ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు విష్ణు మాట్లాడుతూ మొట్టమొదట భూమిపై గంగా (నీరు) లేనప్పుడు మహర్షి భగీరథ తన తపస్సుతో భూమిపైకి గంగను రప్పించిన వ్యక్తి మహర్షి భగీరథ అనే కొనియాడారు. యువతీ యువకులు ఆయనల ఏకాగ్రత తపస్సుతో మంచిగా చదివి మంచి విజయాలు అందుకోవాలని కోరుతున్నామన్నారు. మండలానికి చెందిన సాగరులు లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరుపతి కోశాధికారి రామకృష్ణ రేవల్లి మాజీ అధ్యక్షులు మనివర్ధ న్ సాగరులు మునీంద్ర కేశవులు భారతీయ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ సెల్ అధ్యక్షుని సోదరుని విందుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు





**ప్రజా స్వేచ్ఛ....**
మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్. సోదరిని వివాహ విందుకు హాజరై ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఆర్టిఏ మెంబర్ ఎస్ మల్లారెడ్డి, మెదక్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మజహర్,మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పెంటయ్య, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, ఏఎంసీ డైరెక్టర్ సంగమేశ్వర్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భువనగిరి,ప్రజా స్వేచ్ఛ**
భువనగిరి,పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్,కళాశాల లో 2003-2004,బ్యాచ్ లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న, అధ్యాపకులు నాగయ్య, బి,ఎన్,రెడ్డి లు,మాట్లాడుతూ గురువుల మాటలు విని ఆ రోజు చక్కగా చదువుకున్న విద్యార్థులు, నేడు వివిధ,రంగాలలో స్థిర పడి హాయిగా బ్రతుకు తున్నారని,10మందికి జీవనోపాధి కల్పిస్తున్నారని అన్నారు.అదే విధంగా ఆ నాడు విద్యార్థుల కు చదువుతో పాటు సమాజం, పట్ల కూడ అవగాహన కల్పించి,ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడాలని చెప్పడం జరిగిందని.ఈరోజు మా విద్యార్థులు తమకు తోచిన సహాయాన్ని అందిస్తూ అందరి మా నాన్నలు పొందుతు న్నారని ఈరోజు మా విద్యార్థులను చాలా సంవత్స రాల తర్వాత కలుసు కోవడం చాలా ఆనందంగా ఉందని, గర్వం గా ఉందని అన్నారు. అలాగే పాఠశాల పూర్వ విద్యార్థి ఎండి అబ్దుల్ అలీం మాట్లాడుతూ మేము పాఠశాలలో




చదువు కున్న రోజుల్లో,మా ఉపాధ్యా యులు చదువుతో పాటు, మమ్మల్ని, దండించి సరైన మార్గంలో నడిపారని అన్నారు.ఆ నాడు మా గురువుల మాటలు వినకపోతే ప్రస్తుత,సమాజంలో మా పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారయ్యేదని అన్నారు. ఏదేమైనా ఆ నాటి గురువులు మాకు విద్య బుద్దులు నేర్పించి సరైన మార్గం లో నడిపించడం తమ అదృష్టంగా భావిస్తు న్నట్లు తెలిపారు.అలాగే ఇప్పటి విద్యార్థులు గురువులు ఒక్క మాట అనగానే తల్లిదండ్రులకు చెప్పడం, ఎదురు తిరగడం పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం వంటివి చేస్తూ తమ జీవితాన్ని సర్వ నాశనం చేసుకుంటు న్నారనిఅన్నారు.అలా కాకుండా గురువుల మాటలు విని తమ చదువు మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు స్థిరపడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యా యులు కోటయ్య, ప్రసాద్ వెంకట్ రెడ్డి,పూర్వ విద్యార్థులు శేషు,కృష్ణ, వెంకటేష్,పూర్ణ చందర్,ప్రదీప్ విజయ్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్**

**నరసింహుల, పేట ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ ప్రభుత్వం గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికిందని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ అలవాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ జన గణనతో పాటు కుల గణనను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని దేశవ్యాప్తంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేయడంలో తెలంగాణ ప్రభుత్వం రోల్ మోడల్ గా నిలిచిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇటు కేంద్రంతో పాటు భారతదేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.అలాగే ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియకు తెలంగాణ శ్రీకారం చుట్టిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా జరిగే



కులగణన కోసం తెలంగాణలో అనుసరించిన మోడల్ ను పరిగణలోకి తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సీడబ్ల్యూసీ తీర్మానం చేసిందని వివరించారు. ఇక పౌర సమాజం, మేధావులు, కులసంఘాల నాయకులు, విద్యావేత్తలు ఇచ్చే సలహాలు, సూచనలు తీసుకుని రాష్ట్ర సర్కారు కులగణన నిర్వహించిన విషయాన్ని సీడబ్ల్యూసీ ప్రస్తావించడం విశేషం తెలిపారు..ప్రజలు గులాబీ పార్టీని గులాబీ లీడర్లను ఏనాడో మరిచారని నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ఆలోచనతో రోజురోజు ఇంకా దిగజారి గులాబీ నేతలు మాట్లాడడం సిగ్గుచేటని వారు విమర్శించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి నోరు లేక సోషల్ మీడియాలో దృశప్రచారం చేయడం సబబు కాదని 10 సంవత్సరాలుగా ఏనాడు కూడా పేదవాడికి ఇండ్లు మంజూరు చేయాలని ఆలోచన లేకుండా నిత్యం కమిషన్ల కోసం కక్కుర్తి పడి తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి చెందుతుందని వారు దుయ్యబట్టారు.

# కలెక్టరేట్ లో భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**-లక్ష్యసాధనకు మహర్షి భగీరథుని పూర్తిగా తీసుకోవాలని...**
**-మహర్షి భగీరథ తపస్సుతోనే భూవి పైకి ఆకాశగంగా...**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**మెదక్/పాపన్నపేటప్రజా స్వేచ్ఛ**
గంగమ్మను దివి నుంచి భువికి రప్పించిన గొప్పవ్యక్తి భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తెలిపారు భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బీసీ సంఘం నాయకులతో కలిసి భగీరథ మహర్షి




జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని కలెక్టర్ అన్నారు.భగీరథుడు, కష్టపడి ఏదైనా సాధించగల మనిషి. ఆయనను ఆదర్శంగా తీసుకుని, మనం కూడా కఠోర శ్రమ చేసి లక్ష్యసాధన చేయాలి. ఆయన దీక్ష, సహనం, పట్టుదల మనందరికీ భగీరథుడిని ఆదర్శంగా తీసుకుని, మనం కఠోర శ్రమ చేసి, పట్టుదల కలిగి, మన లక్ష్యాలను సాధిద్దాం అని వివరించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, బీసీ సంఘం నాయకులు పోచమ్మల నగేష్, జిల్లా కార్యదర్శి మార్కు నగేష్ సగర, రాష్ట్ర కార్యదర్శి మార్క్ దత్తాత్రి సగర, సంఘ నాయకులు సిద్ధి రాములు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పర్వతగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం .

**ప్రజా స్వేచ్ఛ...**
పర్వతగిరి: పర్వతగిరి ఉన్నత పాఠశాలలో 2003-2004 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి ఉన్నత పాఠశాలలో ఈరోజు జరిగిన ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 2003- 2004 విద్యా సంవత్సరం లో పదవ తరగతికి బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు ఆ విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులపై పూలు చల్లుకుంటూ వేదిక వద్దకు సాదరంగా ఆహ్వానం తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకార్థం 20 వేల




రూపాయల విలువ గల సౌండ్ సిస్టంను పాఠశాలకు బహుకరించారు. అదేవిధంగా సైన్స్ ల్యాబ్ కు సంబంధించిన పరికరాలను2003-04 కు చెందిన మంచాల శ్రీకాంత్ అను పూర్వ విద్యార్థి బహుకరించారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు విద్యార్థుల ఉపన్యాసాలు ఆటపాటలతో అట్టహాసంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు,టీ. దేవేందర్ రావు, రామబ్రహ్మచారి, విద్యాసాగర్, సత్యనారాయణ, ఉదయలక్ష్మి, సునీత, రాధిక, పుల్లూరు సారంగపాణి, చిదురాల సంపత్ జ.మధుకర్ 2003-2004 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు సుమారు వందమంది పాల్గొన్నారు.

# బిజినెస్

## ఇప్పటికీ జనాల వద్ద రూ.2 వేల నోట్లు..

### ఆర్బీఐ తాజా అప్‌డేట్ ఏంటంటే..



సుమారు రెండేళ్ల క్రితం భారతీయ రిజర్వ్ బ్యాంకు రూ.2 వేల నోటును ఉపసంహరించింది. అయితే, ఇప్పటికీ జనాల వద్ద రూ.6,266 కోట్ల విలువైన రూ.2 వేల నోట్లు ఉన్నట్లు ఆర్‌బీఐ పేర్కొంది. 2023 మే 19న ఆర్బీఐ ఈ నోట్లను ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం, నోటు ఉపసంహరణ ప్రకటన సమయంలో ప్రజల వద్ద రూ.3.56 లక్షల విలువైన రూ.2 వేల నోట్లు ఉన్నాయి. ఏప్రిల్ 30 నాటికి అవి రూ.6,266 కోట్లకు పడిపోయాయి. చెలామణిలో ఉన్న మొత్తం రూ.2 వేల నోట్లలో రూ.98.24 శాతం ప్రజలు తిరిగిచ్చేశారని ఆర్‌బీఐ వెల్లడించింది. ఈ నోట్లను బ్యాంకుల్లో మార్చుకునే అవకాశం 2023 అక్టోబర్ 7తోనే ముగిసింది. అయితే, ఆర్బీఐ ఆఫీసుల్లో ఈ నోట్లను మార్చుకుని తమ అకౌంట్లల్లో డిపాజిట్ చేసుకునే అవకాశం ఇప్పటికీ ఉంది. మొత్తం 19 ఆర్‌బీఐ కేంద్ర కార్యాలయాల్లో ఈ సదుపాయం ఉంది. ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను రూ.2 వేల నోట్లను ఇండియన్ పోస్టు ద్వారా ఆర్బీఐకి పంపించే అవకాశం కూడా ఉంది.నోట్ల డీమోనెటైజేషన్‌లో భాగంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు 2016 నవంబర్ 8న రూ. వేల నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బ్లాక్ మనీ, అవినీతి, నకిలీ కరెన్సీలకు బ్రేకులు వేసేందుకు ప్రభుత్వం నోట్ల రద్దు ప్రకటించింది. అయితే, నోట్ల రద్దుతో వచ్చే కరెన్సీ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ఈ కొత్త పెద్ద నోట్లను ప్రవేశపెట్టింది. కొత్త మహాత్మా గాంధీ సిరీస్ నోట్లలో భాగంగా అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో ఈ నోటును ప్రభుత్వం విడుదల చేసింది. దేశ అవసరాలకు సరిపడా ఇతర డినామినేషన్‌ల కరెన్సీ నోట్లు అందుబాటులో ఉండటంతో ప్రభుత్వం రూ.2 వేల నోటును సర్క్యులేషన్ నుంచి ఉపసంహరించుకుంది. మరోవైపు, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు కూడా అనేక చర్యలు తీసుకుంది. ప్రస్తుతం యూపీఐ ఆధారిత చెల్లింపులు వేగంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ఈ విధానానికి ఇతర దేశాల్లో కూడా ప్రాచుర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తోంది.

## భారీగా తగ్గుతున్న బంగారం రేట్లు..

### తగ్గింపునకు ప్రధాన కారణాలివే..!

ఇటీవల కాలంలో ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. ప్రపంచ మార్కెట్లో గత 10 రోజుల్లో బంగారం ఔన్సుకు 300 డాలర్ల వరకు తగ్గింది. అంటే ఔన్సుకు 3500 డాలర్ల నుంచి నుండి 3200 డాలర్లకు పడిపోయింది. బంగారం ధర తగ్గడానికి అమెరికా, చైనా ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కార్మిక దినోత్సవం కారణంగా చైనాలో మే 5 వరకు సెలవులు ఉన్నాయి. దీని కారణంగా డిమాండ్ పడిపోయింది. దీంతో పాటు, అమెరికాలో సంతృప్తికరమైన ఉపాధి గణాంకాలు, అమెరికా-చైనా సుంకాల యుద్ధంలో సడలింపు సంకేతాలు, త్వరలో కొత్త ఒప్పందం కుదుర్చుకుంటుందనే ఆశల నేపథ్యంలో బంగారం ధరలను తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. అయితే భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి సంకేతాలు కనిపిస్తున్నాయని, అందువల్ల పెద్ద క్షీణతకు అవకాశం లేదని మరికొంత మంది చెబుతున్నారు. బంగారం ధరలు తగ్గడానికి అనేక



ప్రధాన కారణాలు ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య చర్చలపై మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, చైనాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తారు. చైనాకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు అమెరికా సుంకాలపై చర్చలను తిరిగి ప్రారంభించిందని పేర్కొన్నాయి. ఇది కాకుండా చైనాలో సెలవుల వల్ల కూడా బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. చైనాలో కార్మిక దినోత్సవ సెలవుల కారణంగా మే 1 నుంచి 5 వరకు మార్కెట్ మూసిశారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం వినియోగించే దేశం చైనా కాబట్టి ఈ కాలంలో డిమాండ్ తగ్గింది. అమెరికాలో ఉపాధి నివేదిక కూడా బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఏప్రిల్‌లో అమెరికాలో 1.77 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ వారం బంగారం క్షీణత వార్తల్లో నిలిచినప్పటికీ బంగారానికి దీర్ఘకాలిక మద్దతు బాగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దానిని బలపరిచే అనేక అంశాలు ఉన్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నేపథ్యంలో బంగారం ధరలు ఇంక తగ్గవని కొంత మంది నిపుణులు చెబుతున్నారు.

## ఎస్బీఐలో 18 వేల ఉద్యోగాలు

### -బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి వెల్లడి



**న్యూఢిల్లీ, మే 3**

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) భారీ స్థాయిలో ఉద్యోగులను నియమించుకోవడానికి సిద్ధమైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 18 వేల మంది సిబ్బందిని నియమించుకోనున్నట్టు బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు.ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2025-26 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 18 వేల మంది సిబ్బందిని రిక్రూట్ చేసుకోనున్నట్టు, వీరిలో 13,400 మంది క్లరికల్ కాగా, మరో 3 వేల మంది ప్రొబెషనరీ ఆఫీసర్లు, 1,600 మంది స్పెషలిస్ట్ ఆఫీసర్ స్థాయి సిబ్బందని పేర్కొన్నారు. ఈ నూతన ఆర్థిక సంవత్సరంలోనూ నికర వడ్డీ మార్జిన్లు మరింత తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయని, రిజర్వుబ్యాంక్ ఇటీవల తగ్గించిన వడ్డీరేట్లే కారణమన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం 10 శాతం తగ్గి రూ.18,643 కోట్లకు పరిమితమవగా, ఆదాయం రూ.1,43,876 కోట్లకు చేరుకున్నట్టు వెల్లడించింది.


## ఐపీఎల్‌లో విరాట్ అరుదైన ఫీట్..

### క్రిస్ గేల్, రోహిత్ స్పెషల్ క్లబ్‌లో ధోనీ..!

ఐపీఎల్‌లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను రెండు పరుగుల తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఓడించింది. ఆర్‌సీబీ ఆడిన 11 మ్యాచుల్లో ఇది ఎనిమిదో విజయం. ఈ విజయంతో బెంగళూరు జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. టాస్ ఓడిన బెంగళూరు జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. చెన్నై జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 211 పరుగులు మాత్రమే చేయగలిగింది. బెంగళూరు తరఫున జాకబ్ బెథెల్ 33 బంతుల్లో 55 పరుగులు చేశాడు. ఇక విరాట్ కోహ్లీ 33 బంతుల్లో 62 పరుగులు చేశాడు. ఇది ఐపీఎల్‌లో కోహ్లీకి 62వ హాఫ్ సెంచరీ చేశాడు. ఈ సీజన్‌లో 500 పరుగులు కూడా పూర్తి చేశాడు. ఈ లీగ్‌లోని 18 సీజన్ల చరిత్రలో అత్యధికంగా 500 పరుగులు సాధించిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అదే సమయంలో మహేంద్ర సింగ్ ధోని, క్రిస్ గేల్, రోహిత్ స్పెషల్ క్లబ్‌లో చేరాడు.

**ఈ సీజన్‌లో కోహ్లీ 500 పరుగులు చేశాడు..**

కోహ్లీ తన ఇన్నింగ్స్‌లో ఐదు ఫోర్లు, ఐదు సిక్సర్ల సహాయంతో హాఫ్ సెంచరీ చేశాడు. ఈ సీజన్‌లో



ఇప్పటివరకు 11 ఇన్నింగ్స్‌లలో 63.12 సగటు, 143.47 స్ట్రయిక్ రేట్‌తో 505 పరుగులు చేశాడు. ఈ సమయంలో 44 ఫోర్లు, 18 సిక్సర్లు బాదాడు. కోహ్లీ ఒక సీజన్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం ఇది ఎనిమిదోసారి. కింగ్ కోహ్లీ అంతకు ముందు 2011, 2013, 2015, 2016, 2018, 2023, 2024 సీజన్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. డేవిడ్ వార్నర్ సైతం ఏడుసార్లు కంటే ఎక్కువగా 500 పరుగులు చేశాడు. ఆ తర్వాత కేఎల్ రాహుల్ ఆరుసార్లు, శిఖర్ ధావన్ ఐదుసార్లు కంటే 500 కంటే ఎక్కువ పరుగులు చేశాడు.


**సీఎస్‌కేపై కోహ్లీ అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా..**

సీఎస్‌కేపై అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా విరాట్ నిలిచాడు. చెన్నైపై కోహ్లీ 1160 పరుగులు, ఢిల్లీపై 1154 పరుగులు చేశాడు. టీ20లో ఒకే జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు విరాట్ ఈ ఘనత సాధించాడు. విరాట్ తర్వాత డేవిడ్ వార్నర్ పంజాబ్ కింగ్స్‌పై అత్యధికంగా 1134 పరుగులు చేశాడు. శిఖర్ ధావన్ చెన్నైపై ధావన్ 1105 పరుగులు చేశాడు. కోహ్లీ జట్టు 18 సీజన్లలో తొలిసారిగా ఐపీఎల్ సీజన్‌లో లీగ్ దశలో రెండు మ్యాచుల్లో సీఎస్‌కేని ఓడించింది. బెంగళూరులో ఇరు జట్ల మధ్య జరిగిన చివరి నాలుగు మ్యాచులో మొదట బ్యాటింగ్ చేసిన జట్టు నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది.

# స్పోర్ట్స్

## ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన పరాగ్..!

### ఒకే ఓవర్లో 5 సిక్సర్లు..



ఐపీఎల్‌లో పవర్ హిట్టింగ్‌తో చెలరేగిపోతున్నారు కుర్రాళ్లు. బౌలర్ ఎంతటివాడైనా సిక్సర్ల మోతతో స్టేడియాలను హోరెత్తిస్తున్నారు. టైమింగ్ కుదిరిందంటే చాలు బంతిని అలవోకగా స్టాండ్స్‌లోకి పంపుతున్నారు. ఆదివారం రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అదే పని చేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ స్పిన్నర్ మోయిన్ అలీ కి చుక్కలు చూపించాడు. వరుసగా 5 బంతుల్ని సిక్సర్లుగా మలిచాడు. లెగ్ సైడ్, స్విష్ షాట్.. ఇలా అద్భుత షాట్లతో అలరించిన పరాగ్ అరుదైన క్లబ్‌లో చోటు సంపాదించాడు.ఐపీఎల్ చరిత్రలో ఒకే ఓవర్లో ఐదు సిక్సర్లు బాదిన ఆటగాళ్లలో ఐదో బ్యాటర్‌గా పరాగ్ రికార్డు సృష్టించాడు. తన విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన అతడు రింకూ సింగ్ తర్వాత ఈ ఫీట్ సాధించాడు. ఐపీఎల్‌లో ఒకే ఓవర్లు ఐదు సిక్సర్ల వీరుడు మాత్రం క్రిస్ గేల్ . ఈ చిచ్చరపిడుగు 2012లో లెగ్ స్పిన్నర్ రాహుల్ శర్మను ఉతికేస్తూ ఐదుసార్లు బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు. 2020లో కింగ్స్ లెవన్ పంజాబ్ పేసర్ కాట్రెల్ బౌలింగ్‌లో రాహుల్ తెవాటియా ఐదు సిక్సర్లతో రికార్డు నెలకొల్పాడు.ఈ ఘనత సాధించిన మూడో ప్లేయర్ రవీంద్ర జడేజా. చెన్నై సూపర్ కింగ్స్ ఆల్‌రౌండర్ అయిన జడ్డూ.. 2021లో ఆర్సీబీ పేసర్ హర్షల్ పటేల్ ఓవర్లో ఐదు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఇక.. సిక్సర్ల కింగ్‌గా పేరొందిన రింకూ సింగ్ 2023లో ఈ అరుదైన క్లబ్‌లో చేరాడు. గుజరాత్ టైటాన్స్ పేసర్ యశ్ దయాల్ వేసిన 20వ ఓవర్లో ఆఖరి 5 బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపాడీ హిట్టర్. దాంతో, ఓటమి అంచున నిలిచిన కోల్‌కతా ఒక వికెట్ తేడాతో జయభేరి మోగించింది.


## కేకేఆర్ సంచలన విజయం

### ఒత్తిడిలో చిత్తయిన రాజస్తాన్..

రాజస్తాన్ రాయల్స్ జట్టు మరోసారి ఒత్తిడిలో చిత్తయింది. చివరి బంతికి మూడు పరుగులు చేయలేక విజయానికి దూరమైంది. ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ కేవలం ఒక్క పరుగు తేడాతో గెలుపొందింది. రాజస్తాన్ ఇలాంటి టైట్ మ్యాచ్‌లో ఓడిపోవడం ఈ సీజన్‌లో ఇది మూడోసారి. రియాన్ పరాగ్ (95) అద్భుత ఇన్నింగ్స్‌తో సత్తా చాటినా రాజస్తాన్‌ను అదృష్టం వెక్కిరించింది. దీంతో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయాన్ని అందుకుంది. ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశాలను మెరగుపరుచుకుంది. ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్తాన్ రాయల్స్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానే బ్యాటింగ్ ఎంచుకున్నాడు.



బ్యాటర్లందరూ తమ వంతు పాత్ర పోషించి పరుగులు చేయడంతో కోల్‌కతా నైట్ రైడర్స్ ప్రత్యర్థి ముందు భారీ టార్గెట్ ఉంచింది. డ్రూ రస్సెల్ (57) హాఫ్ సెంచరీ చేశాడు. ఓపెనర్ గుర్బాజ్ (35), కెప్టెన్ రహానే (30), రఘువంశీ (44) కీలక ఇన్నింగ్స్ ఆడారు. దీంతో కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లలో ఆర్చర్, యుద్వీర్ సింగ్, తీక్షణ, రియాన్ పరాగ్ ఒక్కో వికెట్ తీశారు.207 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్ ఆరంభంలోనే కీలక వికెట్లు కోల్పోయింది. 71 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో రియాన్ పరాగ్ (95) అద్భుత ఇన్నింగ్స్ ఆడి. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించే ప్రయత్నం చేశాడు. అతడికి హెట్‌మెయర్ (29) సహకరించాడు. అయితే పరాగ్ అవుటైన తర్వాత కోల్‌కతా పట్టు బిగించింది. అయితే చివర్లో శుభమ్ దూబే (25) కేకేఆర్‌ను భయపెట్టాడు. బౌండరీలతో విరుచుకుపడ్డాడు. చివరి బంతికి మూడు పరుగులు చేయాల్సిన దశలో కేవలం సింగిల్ మాత్రమే చేశాడు. దీంతో ఆర్ఆర్ ఒక్క పరుగు తేడాతో ఓడిపోయింది. 20 ఓవర్లలో 205 పరుగులు మాత్రమే చేసింది. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ రెండేసి వికెట్లు తీశారు.




## త్రిష బర్త్‌డే.. 'విశ్వంభర' నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీల్లో ఒకటైన విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మువీ నుంచి విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. అయితే ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు త్రిష పుట్టినరోజు కావడంతో మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. త్రిష ఇందులో అవని అనే పాత్రలో కనిపించబోతుంది. చీరకట్టులో ఆమె మెరిసిపోతూ కనిపించారు. 'బింబిసార' ఫేమ్ వశిష్ట ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్, విక్రమ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. మరోవైపు, ఈ సినిమా విడుదల తేదీని కూడా త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఫస్ట్ సింగిల్ విడుదలతో సినిమా ప్రమోషన్స్ ఊపందుకోగా, రిలీజ్ డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## పావళికి రాబోతున్న ధ్రువ్ విక్రమ్ 'బైసన్'

కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'బైసన్ కాలమదన్'. 'ఆదిత్య వర్మ', 'మహాన్' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న ధ్రువ్ ఈ సినిమాతో తన అదృష్టాన్ని పరిక్షించుకోబోతున్నాడు. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో రజిషా విజయన్, అనుపమ పరమేశ్వరన్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి మారి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ నిర్మిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన లభించింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. 'బైసన్' సినిమాను ఈ ఏడాది దీపావళి కానుకగా అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకోవాలని ప్రయత్నిస్తున్న ధ్రువ్‌కు ఈ సినిమా ఎంతవరకు విజయాన్ని అందిస్తుందో చూడాలి.




## బుజ్జి కన్నా అని పిలిచారు..

### ఓ నటికి దానికి మించిన ఆనందం మరొకటి ఉండదు: ఇవానా

తమిళ చిత్రం 'లవ్‌టుడే' ద్వారా తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైంది కథానాయిక ఇవానా. 'సింగిల్' చిత్రంతో ఈ భామ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నది. శ్రీవిష్ణు హీరోగా కార్తీక్‌రాజు దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా ఈ నెల 9న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం ఇవానా విలేకరులతో ముచ్చటించింది.గీతా ఆర్ట్స్ వంటి పేరొందిన సంస్థ ద్వారా తెలుగు తెరకు పరిచయం కావడం ఆనందంగా ఉందని చెప్పింది. ఈ సినిమాలో తాను డ్యాన్సర్ హరిణి పాత్రలో కనిపిస్తానని, అందరితో సరదాగా ఉంటూ కుటుంబం కోసం, తను ప్రేమించిన వారికోసం ఏం చేయడానికైనా సిద్ధపడే అమ్మాయిగా తన క్యారెక్టర్ భిన్న పార్శ్వాల్లో సాగుతుందని తెలిపింది. 'ఫుల్‌లెంగ్త్ ఫన్ మూవీ ఇది. ఫ్యామిలీతో హాయిగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. తెలుగు చాలా బ్యూటీఫుల్ లాంగ్వేజ్. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకోవడానికి ప్రయత్నించా. శ్రీవిష్ణు చాలా సహాయం చేశారు' అని ఇవానా చెప్పింది. ఈ సినిమా ప్రెస్‌మీట్ సందర్భంలో అక్కడికొచ్చిన అభిమానులు 'లవ్‌టుడే'లో తన క్యారెక్టర్ నేమ్ అయిన బుజ్జి పేరుతో 'బుజ్జి కన్నా' అని పిలవడం ఆనందాన్నిచ్చిందని, పాత్ర పేరును గుర్తుపెట్టుకొని పిలవడానికి మించిన ఆనందం ఓ నటికి మరొకటి ఉండదని తెలిపింది. 'రియల్ లైఫ్‌కి రిలేట్ అయ్యే పాత్రలు చేయాలన్నది నటిగా నా లక్ష్యం. ప్రస్తుతం పీజీ చేస్తున్నా. ఓవైపు చదువుకుంటూనే సినిమాల్లో నటిస్తున్నా. తెలుగు, తమిళంలో మంచి ఆఫర్లొస్తున్నాయి' అని ఇవానా చెప్పింది.




## బాక్సాఫీస్ దగ్గర హిట్ 3 ఊచకోత..

### -వంద కోట్లకి చేరువలో అర్జున్ సర్కార్ మూవీ

ఈ మధ్య కాలంలో బాక్సాఫీస్‌ని షేక్ చేసిన చిత్రాలలో నాని హిట్ 3 చిత్రం ఒకటి. ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో మనం చూస్తూనే ఉన్నాం. మొదటి రోజు ఈ మూవీకి 43 కోట్ల రేంజ్‌లో గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి . ఇక రెండు రోజుల్లోనే నాని సినిమాకు 62 కోట్లు దాటాయి. ఇక మూడో రోజు కూడా మంచి నంబర్ వస్తుందని అంతా అనుకున్నారు. ట్రేడ్ వర్గాల అంచనాలకు తగ్గట్టుగా ఈ మూవీకి మూడు రోజుల్లో అదిరిపోయే వసూళ్లు వచ్చాయి. శనివారం ఒక్క రోజే రూ.20 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా, థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకెళ్తోంది.హిట్ 3 చిత్రానికి మూడు రోజుల్లో 82 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాగా, ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. వాల్ పోస్టర్ టీం వదిలిన ఈ కలెక్షన్ పోస్టర్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ లెక్కన ఆదివారం నాడు మరింతగా కలెక్షన్స్ పెరిగే అవకాశం లేదు. వీకెండ్‌లోనే ఈ చిత్రం వంద కోట్ల మార్క్ చేరుకుంటుందని ట్రేడ్ పండితులు భావిస్తున్నారు. వర్డ్ ఆఫ్ మౌత్, అద్భుతమైన ఆక్యుపెన్సీతో ఈ సినిమా అంతటా మంచి రెస్పాన్స్ దక్కించుకుంటుంది. . నార్త్ అమెరికాలో కూడా 'హిట్ 3' జోరు చూపిస్తోంది. ఇప్పటికే $ 1.8 మిలియన్లు వసూలు చేసిన ఈ చిత్రం, $ 2 మిలియన్ల క్లబ్‌లోకి అడుగుపెట్టే దిశగా దూసుకెళ్తోంది. ఈ సినిమా కోసం నానా ఎంతలా కష్టపడ్డాడో అందరికీ తెలిసిందే. షూటింగ్ చేస్తుండగా నానికి గాయాలు అయ్యాయి. తలకి గాయం, మొహానికి ఫైర్ అంటుకోవడం , రక్తం కారిన, కుట్లు వేసినా, ఫైర్ అంటుకున్నా కూడా అవేమి లెక్క చేయకుండా షూటింగ్ చేశాడు. తాను పడిన కష్టానికి మంచి ప్రతిఫలం వస్తుండడంతో నాని కూడా ఫుల్ హ్యాపీగా ఉన్నారు. చిత్రానికి మిక్కీ అద్భుతంగా బీజీఎం ఇచ్చాడని, ఏ సీన్‌కు ఎంత ఇవ్వాలి.. ఎక్కడ ఎంత కొట్టాలో అక్కడ అంతే కొట్టాడని, తనకు ఎలాంటి అవుట్ పుట్ అడిగానో అలాంటి అవుట్ పుట్ ఇచ్చాడని దర్శకుడు శైలేష్ రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. మొత్తానికి ఈ చిత్రం నాని కెరియర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలిచింది.

## డైరెక్ట్‌గా ఓటీటీలోకి రాబోతున్న సుమంత్ 'అనగనగా'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే!

టాలీవుడ్ హీరో సుమంత్ నటించిన తాజా చిత్రం 'అనగనగా' నేరుగా ఓటీటీలో విడుదల కానుంది. సన్నీ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సుమంత్ సరసన కాజల్ చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా మే 15, 2025 నుంచి ఈటీవీ విన్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని ఈటీవీ విన్ అధికారికంగా ప్రకటించింది.ఇటీవల విడుదలైన టీజర్ చూస్తే, ఈ చిత్రం స్కూల్ నేపథ్యంలో సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో సుమంత్ 'వ్యాస్' అనే ఉపాధ్యాయుడి పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థ, పిల్లలకు చదువును సులభంగా అర్థమయ్యేలా చెప్పే విధానం వంటి అంశాలను ఈ చిత్రం స్పృశించనుందని సమాచారం. కృషి ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సినిమా ఓటీటీ ప్రేక్షకులకు కొత్త అనుభూతినిస్తుందని భావిస్తున్నారు.




Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611,